కాత్యాయనీగా అమ్మవారు

కాళేశ్వరం, అక్టోబర్ 8: శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి ఆలయ అనుబంధ ఆలయమైన శ్రీ శుభానంద, మహా సరస్వతి ఆలయంలో మంగళవారం అమ్మవారిని దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాత్యాయనీ అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. బుధవారం కాళరాత్రి అలంకరణ చేయనున్నట్లు అర్చకుడు కృష్ణమూర్తి శర్మ తెలిపారు. మాజీ ధర్మకర్తలు అశోక్, అడప సమ్మయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, కాళేశ్వరంలో అమ్మ భవానీ కమిటీ ఏర్పాటు చేసిన దుర్గా భవానీ అమ్మ వారి వద్ద 6వ రోజు మంగళవారం మాడుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో అన్నప్రసాదం సుమారు 200 మంది భక్తులకు వితరణ చేశారు. మమత, మాధవీ అశోక్, నాయకులు కామిడి శ్రీనివాస్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

కాత్యాయనీగా..

కాళేశ్వరం: అన్న ప్రసాదం వితరణ చేస్తున్న పవన్‌శర్మ

గర్భ గౌరీ ఆలయంలో..

మహదేవపూర్: మండల కేంద్రంలోని గర్భ గౌరీ ఆలయంలో అమ్మ వారికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ రాధిక, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రమాదేవి, నాగరాణితో కలిసి దర్శించుకున్నారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు మహా అన్నదానం చేశారు. కమిటీ నిర్వాహకులు మోటం వెంకటేశ్వర్లు, నరసింహస్వామి, మెరుగు లక్ష్మణ్ పాల్గొన్నారు.

మహదేవపూర్: పూజలు చేస్తున్న మహిళలు

మహాలక్ష్మి అలంకారంలో..

కాటారం: దేవీ నవరాత్రోత్సవాల్లో ఆరో రోజు మంగళవారం అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు, సాయంత్రం దీపారాధన చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బొప్పారం రామాలయం, మండల కేంద్రంలోని లక్ష్మిదేవర ఆలయంలోని దుర్గాదేవి మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

రామాలయంలో ఎమ్మెల్యే పూజలు

గణపురం: మండలంలోని బుద్ధారం గ్రామ రామాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు-పద్మ దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అన్నప్రసాదంలో పాల్గొన్నారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు

కరెన్సీతో దుర్గామాత అలంకరణ

ఏటూరునాగారం : దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని దుర్గామాతను మహా లక్ష్మీ అవతారంలో అలంకరించారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ నిర్మాణ స్థలంలో స్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రూ.8ల క్షల కరెన్సీ నోట్లతో అలంకరించారు. రామాలయంలో రూ.6లక్షల కరెన్సీతో అలంకరణ చేశారు. సాయిబాబా ఆలయంలో రూ.11లక్షల కరెన్సీతో దుర్గామాతను అలంకరించారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ నిర్మాణ స్థలంలో మంగళవారం రాత్రి సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. అర్చకులు రాధాకృష్ణశర్మ, నాగేశ్వర్‌రావు శర్మ, భాను ప్రకాశ్‌శర్మ మంత్రోచ్చారణ చేశారు.

కరెన్సీతో అలంకరించిన దుర్గామాత

మహిళల ఆర్థికాభివృద్ధికే క్యాంటీన్లు

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- కలెక్టర్‌తో కలిసి ఐడీవోసీలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో చేసిన పదార్థాలను రుచి చూస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 8 : మహిళల ఆర్థికాభివృద్ధి కోసమే మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం ఐడీఓసీలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతోపాటు రుణం కూడా అందించనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత సాధించేందుకు చిరువ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు శిక్షణ, ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను నెలకొల్పనున్నట్లు చెప్పారు. గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఎదగాలన్నారు.

ఐడీవోసీ ఆవరణలో బతుకమ్మ వేడుకలు

ఐడీవోసీ కార్యాలయం ఆవరణలో మంగళవారం బతుకమ్మ వేడుకలు జరిగాయి. కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు బతుకమ్మలు పేర్చి ఒకచోట పెట్టి ఆడారు. వారితో కలిసి ఎమ్మెల్యే, కలెక్టర్ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన తెలంగాణకు గర్వంగా నిలుస్తుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీవో అవినాశ్, అన్ని శాఖల మహిళా ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

రేగొండ: ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని తిరుమలగిరి శివారులోని బుగులోని వెంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలు నవంబర్ 14 నుంచి ఉన్నందున భక్తుల సౌకర్యార్థం రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లోని జగ్గయ్యపేట, కొత్తపల్లి, నారాయణపురం, రావులపల్లి, తిరుమలగిరి గ్రామాల నుంచి జాతరకు 5.41కోట్లతో నాలుగు బీటీ రోడ్డు పనులు, రూ.2కోట్లతో పాండవులగుట్ట అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు తాగునీరు, వైద్య, విద్యుత్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దసరా పండుగ రోజు నుంచి ఇందిరమ్మ ఇళ్లు పథకం అమలవుతుందని పేర్కొన్నారు. డీఈ రవికుమార్, ఎంపీడీవో రాంప్రసాద్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోడెం ఉమేశ్‌గౌడ్, పున్నం రవి, మటిక సంతోష్, పత్తిప్రభాకర్, పూల్లూరి బాపురావు, దుగ్యాల రాజేశ్వర్‌రావు, సంతోష్ బ్రహ్మం రమేశ్, చంద్ర మొగిలి, సాంబయ్య ఉన్నారు.

నిలిచిన బతుకమ్మ చీరెల పంపిణీ

తాడ్వాయి, అక్టోబర్ 8: రాష్ట్రంలో ఆడపడుచులు ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ప్రభుత్వం ఇచ్చే చీరెల పంపిణీ కార్యక్రమాన్ని అర్ధాంతరంగా నిలిపివేసింది. ప్రభుత్వం నుంచి పంపిణీ చేసేందుకు చీరెలు ఆదివారం రాగా అధికారులు ప్రభుత్వ కార్యాలయాల్లో భద్రపరిచారు. మంగళవారం గ్రామ పంచాయతీల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆడపడుచులకు పంపిణీని ప్రారంభించారు. వెంటనే చీరెల పంపిణీ కార్యక్రమాన్ని నిలిపేశారు. దీనిపై తహసీల్దార్ రవీందర్‌ను వివరణ కోరగా చీరెల పంపిణీని నిలిపివేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగా నిలిపివేశామని, మళ్లీ ఎప్పుడు పంపిణీ చేయాలనేది ప్రభుత్వం ఆదేశాలిస్తుందని తెలిపారు.

బతుకమ్మ దసరా ఉత్సవాల పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ వైర్ పర్సన్

బతుకమ్మ, దసరా వేడుకలకు ఏర్పాట్లు

కృష్ణకాలనీ, అక్టోబర్ 8: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడామైదానంలో నిర్వహించే బతుకమ్మ, దసరా వేడుకల ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, మున్సిపల్ కమిషనర్ టీ రాజేశ్వర్, సింగరేణి జీఎం హబీబ్ హుస్సేన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పట్టణంలోని వార్డుల్లో బతుకమ్మ ఉత్సవాలు జరిగే ప్రదేశాల్లో లెవలింగ్, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు మౌనిక శ్రీనివాస్, ముంజంపల్లి మురళీధర్, దాట్ల శ్రీనివాస్, చల్లా రేణుకా, ముంజాల రవీందర్, పానుగంటి హారిక శ్రీనివాస్, మమత కమలాకర్, కార్యాలయ ఇంజినీర్ బీ మానస పాల్గొన్నారు.

రామాలయం కమిటీ సభ్యులతో సీఐ నరేశ్‌కుమార్

రామాలయంలో మహా అన్నదానం

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 8: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీ రామాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా భూపాలపల్లి సీఐ నరేశ్ కుమార్ హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామాలయం కమిటీ సభ్యులు, భక్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ, కమిటీ సభ్యులు

రావణాసురవధ పోస్టర్ల ఆవిష్కరణ

ములుగు రూరల్, అక్టోబర్ 8: ఈ నెల 12వ తేదీన ములుగులో దసరా వేడుకల్లో నిర్వహించే రావణాసురవధ ఉత్సవ పోస్టర్లను డీఎస్పీ రవీందర్ మంగళవారం ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండ్రకోట కుమార్, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి జనార్ధన్, సభ్యులు జంపన్న, కుమార్, ఓదేలు, నాగరాజు, రాజేందర్, చంటి, పవన్, రాజ్‌కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై -2 ఎండీ షాఖాన్

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

చిట్యాల, అక్టోబర్ 8 : మండల కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన శనిగరపు మొగిలి ఇటీవల తన పొలం వద్దకు వెళ్తుండగా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ సిస్టం ద్వారా పోలీసులు వెతికి పట్టుకున్నారు. ఎస్సై-2 ఎండీ షాఖాన్ మంగళవారం బాధితుడికి అందించారు. కానిస్టేబుల్స్ లాల్‌సింగ్, కోమల, మమత ఎస్సై శ్రావణ్‌కుమార్ అభినందించారు.

పాముకాటుతో రైతు మృతి

ములుగు రూరల్, అక్టోబర్ 8: పాముకాటుతో ఓ రైతు మృతిచెందిన ఘటన మండలంలోని అబ్బాపురంలో మంగళవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు సాయబోయిన సాంబయ్య(55) తన మిర్చి పంటలో గుంటుక తోలేందుకు వెళ్లాడు. గుంటుక తోలుతుండగా తాచు పాము కాటు వేసింది. దీంతో అతడు అరవడంతో అక్కడే పొలంలో పనులు చేస్తున్న రైతులు చేరుకొని అతడిని చికిత్స కోసం ములుగు దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు..

సాంబయ్య(ఫైల్)

కూల్చిన గుడిసెల కర్రలు తరలింపు

ఏటూరునాగారం, అక్టోబర్ 8 : మండలంలోని శంకరాజుపల్లి సమీపంలోని పోడు భూమిలో గిరిజనులు, గిరిజనేతరులు వేసుకున్న గుడిసెలను కూల్చిన అటవీశాఖ అధికారులు కర్రలు, టార్పాలిన్ షీట్లను అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. సోమవారం అటవీశాఖ అధికారులు గుడిసెలను జేసీబీలతో తొలగించారు. కాగా, మంగళవారం గుడిసెలకు ఉపయోగించిన కర్రలు, టార్పాలిన్ షీట్లను ట్రాక్టర్ల ద్వారా అధికారులు కార్యాలయానికి తరలించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కృష్ణకాలనీ, అక్టోబర్ 8: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11కేవీ జంగేడు టౌన్ ఫీడర్‌పై మరమ్మతుల దృష్ట్యా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ మున్సిపాలిటీ ఏఈ కె.విశ్వాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జంగేడు, వేశాలపల్లి, భాస్కరగడ్డ, డబుల్ బెడ్రూం కాలనీల్లో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గుడుంబా పట్టివేత.. ఇద్దరిపై కేసు

మహాముత్తారం, అక్టోబర్ 8: గుడుంబా కేంద్రాలపై పోలీసులు మంగళవారం దాడి చేసి పట్టుకున్నారు. మండలంలోని బోర్లగూడెం గ్రామంలో ముక్లోత్ పృథ్వీరాజ్ ఇంటిని సోదా చేసి 20 లీటర్ల, యామన్‌పల్లికి చెందిన హట్కర్ లక్ష్మి భర్త కేదారినాయక్ వద్ద 15 లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు వివరించారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్‌కుమార్ తెలిపారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్న స్రవంతి

సోమలగడ్డలో మంగళవారం మహిళా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారిత అంటే స్వేచ్ఛతో కూడిన అభివృద్ధి అని, మహిళల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉమెన్ హెల్ప్‌లైన్ నంబర్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098పై అవగాహన కల్పించారు. సీసీ రజియా, అంగన్‌వాడీ టీచర్ బేబీ పాల్గొన్నారు.

గోవిందరావుపేట, అక్టోబర్ 8: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ జెండర్ స్పెషలిస్టు స్రవంతి అన్నారు. మండలంలోని

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
HOUSE FOR SALE

★కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-326343
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777961 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గోవిందరావుపేట, అక్టోబర్ 8: మండలంలోని పస్రాకు చెందిన దామ అశోక్(30) చికిత్సపొందుతూ మృతిచెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అశోక్ కుటుంబ సమస్యలతో నాలుగు రోజుల క్రితం పురుగుమందు తాగాడు. చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ మంగళవారం మృతిచెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఏటూరునాగారం, అక్టోబర్ 8: మండల కేంద్రంలోని అమ్మ హాస్పిటల్ సమీపంలో రోడ్డుపై మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో శంకరాజుపల్లికి చెందిన ఆకుదారి లక్ష్మణ్ తీవ్రంగా గాయపడ్డాడు. టాటా మ్యాజిక్, ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న లక్ష్మణ్ తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం అతడిని మండల కేంద్రంలోని వైద్యశాలకు తరలించారు.

ఎంపీడీవో కార్యాలయం గదిలో ఉన్న అటెండర్‌కు సంబంధించిన సామగ్రి

ఖాళీ చేయని అటెండర్

- ఎంపీడీవో కార్యాలయ గదిలోనే సామగ్రి
- ఎంపీడీవో ఆదేశాలు బేఖాతర్.. విధులకు గైర్హాజరు

వాజేడు, అక్టోబర్ 8 : ఎంపీడీవో కార్యాలయంలోని ఓ గదిలో నివసిస్తున్న అటెండర్ సాయిబాబు ఖాళీ చేయలేదు. అటెండర్ తీరుపై 'ఇల్లా.. ఆఫీసా?' శీర్షికన ఇటీవల 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. దీంతో ఎంపీడీవో విచారణ చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయం గదిలో నివసిస్తున్న అటెండర్‌ను సామగ్రితోపాటు ఖాళీ చేయాలని ఆదేశించారు. ఎనిమిది రోజులు గడుస్తున్నా అతడు ఖాళీ చేయలేదు. ఆ మరుసటిరోజు నుంచి విధులకు హాజరు కావడంలేదని సిబ్బంది తెలిపారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలి

ములుగు రూరల్, అక్టోబర్ 8: వైద్య సిబ్బంది అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు రోగ నిర్ధారణ పరీక్షలు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య అన్నారు. మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో అసంక్రమిత వ్యాధులపై వైద్య సిబ్బందికి ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయాలన్నారు. బీపీ, షుగర్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి సత్యేంద్రనాథ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్‌కుమార్, వైద్యాధికారులు పవణ్‌కుమార్, రణధీర్, భవ్యశ్రీ, మాస్ మీడియా అధికారి సంపత్ పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గంలో చిట్యాల ఉపాధ్యాయులకు చోటు

చిట్యాల, అక్టోబర్ 8 : పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవం కాగా మండల ఉపాధ్యాయులకు చోటు లభించింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా గిరగాని కృష్ణ (హెచ్ఎం జడ్పీహెచ్ఎస్, జూకల్), సాంబారు రామనారాయణ, కూచినపల్లి శ్రీనివాస్ (జడ్పీహెచ్ఎస్, చిట్యాల), గోవింద సత్యనారాయణ (ఎంపీపీఎస్, చల్లగరిగ), ఎండీ రహీంపాషా (జడ్పీహెచ్ఎస్, చల్లగరిగ), బగనారపు రమేశ్ (జడ్పీహెచ్ఎస్, నైన్‌పాక), రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా రావుల ఊర్మిళారెడ్డి (పీజీహెచ్ఎం, జడ్పీహెచ్ఎస్, నైన్‌పాక), రాష్ట్ర కార్యదర్శిగా మామిడి విజయసాగర్ (ఎంపీపీఎస్, ముచినిపర్తి) నియామకమైనట్లు సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాస్, సూదం సాంబమూర్తి మంగళవారం తెలిపారు.

రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో వేములపల్లి విద్యార్థుల ప్రతిభ

చిట్యాల (మొగుళ్లపల్లి), అక్టోబర్ 8 : ఈ నెల 4, 5, 6 తేదీల్లో కామారెడ్డిలో జరిగిన 69వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో వేములపల్లికి చెందిన ఇద్దరు విద్యార్థులు మూడో బహుమతి సాధించినట్లు వేములపల్లి జడ్పీఎస్ఎస్ హెచ్ఎం రాజబోయిన భిక్షపతి తెలిపారు. పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి పాండవుల నాగరాజు, పాఠశాల పూర్వ విద్యార్థి గుడాల అనిల్‌కుమార్ వరంగల్ ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జూనియర్స్ జట్టు తరపున పాల్గొని తృతీయ స్థానం సాధించినట్లు చెప్పారు. ఉపాధ్యాయ బృందం, ఏఏపీసీ వైర్మన్ మోటబోతుల రజిత, స్టాఫ్ సెక్రటరీ జీ.రవీందర్‌రెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం ఎస్.రవీందర్, స్టాఫ్ మెంబర్స్ సీహెచ్ సత్యనారాయణ, ఎస్.రాజు, ఎస్.యుగంధర్ జీ రాజ్‌దీప్, ఎండీ పాషా, బీ.మార్కండేయ, ఎస్. గోపాల్ సమ్మయ్య విద్యార్థులను అభినందించారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

జీపీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న డీఎల్‌పీవో

మహదేవపూర్, అక్టోబర్ 8 : దసరా పండుగ నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలోని జీపీ కార్యాలయం ఆవరణలో పారిశుధ్య కార్మికులకు మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో వీరభద్రయ్య దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎర్ర చెరువు సమీపంలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. బతుకమ్మ వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి కల్పన, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, జీపీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వన్యప్రాణులను చంపిన ఆరుగురి అరెస్ట్

నిందితులను అరెస్టు చూపిస్తున్న ఎఫ్ఆర్వో శంకర్

ములుగు రూరల్, అక్టోబర్ 8: వన్యప్రాణులను వేటాడి చంపిన ఆరుగురిని అటవీశాఖ అధికారులు అరెస్ట్ చేశారు. నిందితులు, స్వాధీనం చేసుకున్న వన్యప్రాణుల కళేబరాలు, సీజ్ చేసిన ఆటోను మంగళవారం ఫారెస్ట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ప్రదర్శించారు. ఎఫ్ఆర్వో డోలి శంకర్ వివరాలు వెల్లడించారు. ములుగు మండలం జాకారం చెరువు శివారులో మంగళవారం వన్యప్రాణులను చంపి కాల్చుతున్నట్లు సమాచారం రాగా సిబ్బందితో వెళ్లి పట్టుకున్నారు. జాకారానికి చెందిన ఓర్సు కొమురయ్య, వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేటకు చెందిన ఓర్సు పరుశురాములు, ముదంగ్గుల రాజు, ఆలకుంట సోమయ్య, ఓర్సు కొమురయ్య, ఓర్సు రాజును అదుపులోకి తీసుకున్నారు. విచారించగా ఓర్సు కొము రయ్య తన పొలంలో అడవి పందుల కోసం ఏర్పాటు చేసిన ఉచ్చుల్లో అడవిపంది, మనుపిల్ల పడగా చంపినట్లు తెలిపారు. ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేయడంతోపాటు ఆటోను సీజ్ చేసినట్లు వివరించారు. దాడుల్లో ఎఫ్ఎస్ఓ మమత, ఎఫ్‌బీఓ శ్వేత, బేస్ క్యాంపు సిబ్బంది ఉన్నారు.

రేషన్‌కార్డులను వెంటనే అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

కృష్ణకాలనీ, అక్టోబర్ 8: రేషన్‌కార్డులను వెంటనే అందించాలని సీపీఐ భూపాలపల్లి పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో సీపీఐ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు నష్టపోతున్నారని తెలిపారు. బతుకమ్మ పండుగకు మహిళలకు రూ.500 ఇస్తామని చెప్పి మాట తప్పడం సిగ్గుచేటన్నారు. పెండింగ్‌లో స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో భగత్‌సింగ్ కాలనీలో పేదలు వేసుకున్న ఇళ్లకు ఇంటి నంబర్లు ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని కోరారు. సీపీఐ నాయకులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, అస్లాం, లోకిని రమేశ్, ఎండీ షాబీర్, గడ్డం సింహాద్రి, చారి పాల్గొన్నారు.

మామకు ఆసరాగా..

వాజేడు, అక్టోబర్ 8 : ఆసరా పింఛన్ పైసలు తీసుకునేందుకు వృద్ధులు అనేక కష్టాలు పడుతున్నారు. తమ గ్రామంలోని మినీ బ్యాంకుల పద్ధతి వేలిముద్రలు పడకపోవడంతో బ్యాంకుకు వెళ్తున్నారు. వాజేడు మండలం ధర్మవరం గ్రామానికి చెంది